

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 03 | శుక్రవారం 03, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## అమరావతికి
# ఆమోదముద్ర

- రాజ్యసభలోనూ ఏకగ్రీవం
- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 :ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఏపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం

2 లో

## అమరావతికి
# చట్టబద్ధతకు థాంక్స్

**- ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి

2 లో

## అమరావతికి చట్టబద్ధత
# దక్కడం అభినందనీయం

**- ఈ విజయం రాజధాని రైతులదే అన్న చంద్రబాబు**
**- ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం**




అమరావతి, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని.. అమరావతికి

2 లో

## అమరావతి బిల్లు పాస్ కావడం
# ఎంపిగా ఉండడం నా అదృష్టం

**- ఎంపి కేశినేని**




అమరావతి, ఏప్రిల్ 2 : రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన

2 లో

## జగన్‌కు గౌరవం ఉంటే
# క్షమాపణలు చెప్పేవారు

**- మావిగన్ పేరుతో మళ్లీ రాజకీయ డ్రామాలు**
**- మండిపడ్డ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ**



గుంటూరు, : జగన్.. ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చే రాజకీయ నాయకుడైతే అమరావతి ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పేవారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యంగ్యంగా మావిగన్ అంటున్నా రని విమర్శించారు. మూడురాజధానిఉలు పోయి, ఇప్పుడు మావిగన్ పట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధానిగా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని.. గతంలో జగన్ కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారని తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో అమరావతే రాజధాని జగన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాటాడి రాజధాని లేకుండా

2 లో

## మరోమారు స్వల్పంగా తగ్గిన
# బంగారం ధరలు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ. 5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24

2 లో

# వాడపల్లిలో వైభవంగా ఉత్సవాలు


**భారీగా హాజరైన భక్తులు**

కోనసీమ, ఏప్రిల్2 : కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం నిర్వహించారు. భక్తి, శ్రద్ధల సమ్మేళనంగా తెప్పోత్సవం కొనసాగింది. విశేష పూజలతో పాటు, కన్నుల పండుగగా జరిగింది. వేకువజామున ఆలయ అర్చకుల మేల్కొలుపుతో ప్రారంభమైన ఈ మహోత్సవంలో గౌతమి గోదావరి పవిత్ర జలాలను తెచ్చి స్వామివారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిత్యార్చన, నిత్య హోమాలు, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం వంటి వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారు అమ్మవార్లకు విశేష పూజారి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. విశేష

4 లో

## అజేయమైన శక్తిగా
# అమరావతి ఆవిర్భావం

- కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే
- అమరావతి బిల్లుపై పవన్ హర్షం



అమరావతి, : ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

4 లో

# సంపాదకీయం

## జగన్.....చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు.

## అమరావతికి చట్టబద్ధత దక్కడం అభినందనీయం

లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణమని ఏపీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు. పీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని ఆయన చమత్కరించారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గడంతో రూ.1,38,800 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,440 తగ్గడంతో రూ.1,13,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.2,55,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, బెంగళూరులో మాత్రం కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

## జగన్‌కు గౌరవం ఉంటే క్షమాపణలు చెప్పేవారు

చేశారని విమర్శించారు. వైజాగ్‌ను జగన్ సర్వనాశనం చేశారని.. ఉత్తరాంధ్ర ప్రజలు బెంబేలెత్తిపోయారన్నారు.2024లో ఎన్డీయే కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటుకు గత ప్రభుత్వ పాలనలో తీర్మానం చేశారా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో చట్టం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారని తెలిపారు. అమరావతి నుంచి పూచిక పుల్ల కూడా కదిలించలేరని ఆనాడే చెప్పానని తెలిపారు. పరిజ్ఞానం లేకుండా ఎ÷-లాన్ బి అంటూ మాట్లాడే మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## అమరావతి బిల్లు పాస్ కావడం ఎంపిగా ఉండడం నా అదృష్టం

ధన్యవాదాలు తెలిపారు. గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. రాజధానిపై ఉన్న గందరగోళానికి తెర దించుతూ అసెంబ్లీ చేసిన తీర్మానానికి కేంద్రం చట్టబద్ధత కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని అమరావతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొందామని అనుకున్నామన్నారు. ఇలాంటి తరుణంలో మూడు రాజధానులు పేరుతో వైసీపీ గందరగోళానికి తెర తీసిందని రామకృష్ణ గుర్తు చేసుకున్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఇకపై రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము సైతం పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు.

# అమరావతికి ఆమోదముద్ర

తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు.



## ఆంధ్రుల రాజధాని అమరావతి

### - ప్రిన్సిపాల్ నాగేంద్ర

### - ఆనందాన్ని పంచుకున్న అధ్యాపక బృందం

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:గతంలో అమరావతి ఎంతో ఘన ఖ్యాతి చెంది ఆంధ్రుల ప్రాబల్యాన్ని దక్షిణ భారత దేశమంతా విస్తరించి కేంద్రంగా ఉండేదని, ప్రస్తుతం అమరావతి ఆంధ్రుల రాజధాని కావడం చాలా ఆనందంగా ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ శాస్వత రాజధానిగా బిల్లు పాస్ అవడంపై గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో అధ్యాపకుల బృందం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ దేవతల రాజధానిగా నాడు అమరావతి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, శాతవాహనుల కాలంలో ఆంధ్రుల రాజధానిగా అమరావతి కొనసాగిందన్నారు. నేడు నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధానిగా భవిష్యత్ లో ఎంతో అభివృద్ధి చెందవచ్చన్నారు. దాదాపు 450 ఏళ్ల కాలం పాటు పాలించిన శాతవాహనులు యావత్ దక్షిణ భారతదేశాన్ని ఐక్యం చేసిన నైపథ్యంలో అమరావతి కేంద్రం కావడం గమనించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు మాధవరావు, నాగలక్ష్మిదేవి, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## శివపురం గ్రామసర్పంచ్ గంగులమ్మ సేవలు అమోఘం


### - ఘనంగా వీడ్కోలు పలికిన అధికారులు,ప్రజలు



పెద్దమండ్యం (ప్రజాసీమ) : అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,శివపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్.గంగులమ్మ సేవలు అమోఘమని అధికారులు,ప్రజాప్రతినిధులు కొనియాడారు.గురువారం ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో సర్పంచ్ గంగులమ్మను గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తిస్తూ గ్రామ పంచాయతీ సీనియర్ సెక్రటరీ శైలజ,పంచాయతీ సెక్రటరీ సుబ్రహ్మణ్యం ఇతర అధికారులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగులమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామప్రజలకు మరియు గ్రామ అభివృద్ధికి సహకరించిన అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.తంబళ్లపల్లె శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ఆశీస్సులతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందని గుర్తుచేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించడం,సెల్ టవర్ ఏర్పాటు చేయడం,త్రాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయించడం,ఎప్పటికప్పుడు వీధిలైట్లు ఏర్పాటు చేయడం,రోడ్ల నిర్మాణాలు చేపట్టడం,ఎవరికైనా ఆరోగ్యం బాగా లేకపోతే ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం,విద్యార్థులకు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో సీట్లు ఇప్పించి ఫీజులు తగ్గించడం,డ్రైనేజీ ఏర్పాటు చేయడం,ముఖ్యంగా శివపురం మల్లయ్య కొండ దగ్గర ఉన్న నేలమల్లేశ్వర స్వామి ఆలయానికి బోర్లు వేసి త్రాగునీటి సౌకర్యం కల్పించడం,కరెంటు విద్యుత్తు సౌకర్యం కూడా కల్పించడం,కరోనా మహమ్మారి విజృంభించిన వేళ ప్రజలు అప్రమత్తం చేయడంపై ఎంతో కృషి చేసినట్లు తెలిపారు.పదవులు కతీతంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శైలజ,సుబ్రహ్మణ్యం,గ్రామ సచివాలయ అధికారులు మరియు,వైసీపీ గ్రామ అధ్యక్షుడు నరసింహులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజంపేట లో ఇరువర్గాల ఘర్షణ





రాజంపేట (ప్రజా సీమ) రాజంపేట మండలం ఊటుకూరులో కత్తులు కట్టెలతో అయిదుగురు యువకులు వీరంగం సృష్టించారు. మహిళల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో హైదరాబాదు నుంచి వచ్చిన యువకులు కడియాల సుబ్రహ్మణ్యం తమ్ముడు వెంకటరమణతో పాటు మరో ముగ్గురిని కలిసి దాడి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ లక్కాకుల బాబు, సాంబారు రాజశేఖర్ ను గ్రామస్తులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం లక్కాకుల బాబు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి కి తరలించారు. మన్నూరు పోలీసులు ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**- ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని దేవాలయం అభివృద్ధికి కొన్ని వాస్తు మార్పులు అవసరం**

**- వాస్తు నిపుణులతో సంప్రదించి కొన్ని మార్పులు చేయాలని కోరిన బత్యాల**

**- రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చ**




ఒంటిమిట్ట, (ప్రజా సీమ) : కోదండ రాముని కళ్యాణానికి విచ్చేసి ఒంటిమిట్ట దేవస్థానం గెస్ట్ హౌస్ నందు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఒంటిమిట్ట అభివృద్ధికి నోచుకోకపోవడానికి ఒంటిమిట్ట దేవాలయానికి పరమడ వీధి పోటు (కడప నుండి రాజంపేటకు వచ్చే రోడ్డు) ఉందని గుడిపై ప్రభావం చూపుతోందని మంచి వాస్తు నిపుణులను పిలిపించి వాస్తు రిత్యా 100 అడుగుల వెడల్పుతో మాడవీధులను తిరుమలలో చేసినట్లు చతుర ప్రకారాలను ఏర్పాటు చేయాలనీ చంద్రబాబు గారికి తెలియజేయగా వెంటనే ఆ విషయంపై స్పందించి పై సంబంధిత అధికారులను పిలిచి వారికి ఆదేశాలు జారీ చేశారు., అలాగే ఒంటిమిట్ట స్థల పురాణం గురించి కూడా మాట్లాడుకోవడం జరిగింది. అనంతరం బత్యాల రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల అభివృద్ధిపై చంద్రబాబు తో చర్చించి పలు విషయాలపై వినతి పత్రాన్ని కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పాలన కూటమితోనే సాధ్యం

**- టిడిపి మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: అభివృద్ధి పాలన టిడిపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నేత, వేంపల్లె మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ ప్రధాన రహదారి నుండి పంట పొలాలకు వెళ్లేందుకు కొత్త సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతు సంక్షేమాభివృద్ధికీ తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట ను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- స్పెషల్ ఎకనామిక్ జోన్ గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు**

**- నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా కలెక్టర్, టిటిడి అధికారులతో ఒంటిమిట్ట అభివృద్ధిపై ముఖ్యమంత్రి సుదీర్ఘ సమీక్ష**



ఒంటిమిట్ట,(ప్రజా సీమ) :తిరుమల లాగా ప్రసద్ది చెందేలా ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఒంటిమిట్టను తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. గురువారం నాడు ఒంటిమిట్ట స్టేట్ గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ , జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో తో ఒంటిమిట్ట అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఒంటిమిట్ట మరియు రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తో ప్రత్యేకంగా చర్చించారు. ఒంటిమిట్ట పవిత్ర పుణ్యక్షేత్రం నందు అభివృద్ధితో పాటు స్థానికంగా కూడా ఉపాధి అవకాశాలను పెంచేలా ఉండాలన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా,పరిశ్రమల ఏర్పాటు చేసి సంపద సృష్టించే కేంద్రంగా ఒంటిమిట్ట ఒంటిమిట్టను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అదేవిధంగా జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేసే ఐలాండ్ తో పాటు అన్ని ముఖ్య ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు వేద పండితుల సూచనలు సలహారమేరకు ఉండాలన్నారు. ఒంటిమిట్ట గ్రామానికి ఒక అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన ఆదేశించారు.

# ఆదిత్యలో ఎర్గోనామిక్ చిట్కాలపై అవగాహన కార్యక్రమం





**– హాజరైన స్వాస్థ్య ఆసుపత్రి ఫిజియోథెరపిస్ట్ చంద్రశేఖర్**

మదనపల్లె (ప్రజాసీమ) : విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యం,సరైన కూర్చునే విధానం,కంప్యూటర్ వినియోగ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎర్గోనామిక్ చిట్కాలు అనే అంశంపై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాస్థ్య ఆసుపత్రి మదనపల్లెకు చెందిన ఫిజియోథెరపిస్టు డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీ చదువులు,ల్యాప్‌టాప్/మొబైల్ వినియోగం వల్ల వచ్చే మెడ,నడుము నొప్పులు,కంటి సమస్యలను నివారించడానికి సరైన కూర్చునే విధానం,శరీర భంగిమ (పోష్చర్),తరచుగా విరామాలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే చిన్న చిన్న వ్యాయామాలు చేయడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపల్ పి.రాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా సమానంగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అరుణ్ కుమార్ రెడ్డి,డి.శ్రీనివాసులు రెడ్డి అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని ఖరారు సంబరాలు




రాజంపేట (ప్రజా సీమ) : కడప జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అమరావతి రాజధాని సంబరాలు నిర్వహించినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి అధికారికంగా మరియు చట్టబద్ధంగా ఖరారు కావడంతోహాహాస్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రతినిధి మొలక ఓబులేసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలోహాహాకేక్ కట్ చేసినారు. పాల్గొన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన రాజధాని అమరావతి అని విద్యార్థుల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మొలక ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతి పార్లమెంట్లో ,రాజ్యసభలో ఆమోదం పొందడం హర్షనియమని ఈ విషయం విద్యాశాఖ ఆధ్వర్యంలోహాహావిద్యార్థిని విద్యార్థులకు తెలియచెప్పడం ఎంతో ఆవశ్యకమని ఆయన అన్నారు.

# నూతన పరిశోధనలు,ఆవిష్కరణలపై దృష్టిసారించాలి

**- మిట్స్ వర్శిటీలో టెక్నికల్ సింపోసియం జిమాక్స్ -2కే26**

**- హాజరైన మొవేట్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎమెల్డా బానుమతి**







మదనపల్లె (ప్రజాసీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు జాతీయస్థాయిలో టెక్నికల్ సింపోసియం జిమాక్స్ -2కే26 కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమెల్డా బానుమతి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ - లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్,మొవేట్,చెన్నై పాల్గొని,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమలో విజయం సాధించాలంటే కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే సరిపోదని,కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ కూడా అత్యంత అవసరమన్నారు. నూతన టెక్నాలజీపై ఆవిష్కరణలు చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీలతో పాటు చిన్నచిన్న సంస్థలు ప్రస్తుతం ఉన్న నూతన టెక్నాలజీలో మెరుగైన పరిశోధనలతో నూతన ఆవిష్కరణలను చేస్తున్నాయని విద్యార్థులు వాటి పై దృష్టి పెట్టాలన్నారు. జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకుంటూనే,నైతిక విలువలతో కూడిన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేటి ప్రపంచంలో మనం చూస్తున్న వేగవంతమైన పురోగతి వెనుక సాంకేతికతలో ఆవిష్కరణలు,పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్చడం,ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం మొదలైనవి సాంకేతిక ఆవిష్కరణ పురోగతికి మూలస్తంభంగా చెప్పుకోవచ్చునన్నారు. సాంకేతిక ఆవిష్కరణ అనేది సామర్థ్యాన్ని పెంచి,సమస్యలను పరిష్కరించే విధంగా కొత్త అవకాశాలను సృష్టించేదన్నారు. సంచలనాత్మక ఆవిష్కరణలకు మాత్రమే పరిమితం కాకుండా ఇప్పటికే ఉన్న సాధనాలు,సిస్టమ్‌లు మరియు ప్రక్రియలకు పెరుగుతున్న మెరుగుదలను టెక్నాలజీ ఇన్నోవేషన్ ప్రభావితం చేస్తాయన్నారు. నూతన టెక్నాలజీలపై అవగాహనపెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎమ్ శ్రీదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.జె ఆష్పిం పబి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన దిల్మాంగే

**- పుష్పాలు అందజేసి స్వాగతం**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఒంటిమిట్ట శ్రీకోదండరామయ్య స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏపి సిఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వేంపల్లెకు చెందిన యువనేత దిల్మాంగే, ముఖ్యమంత్రిని కలిశారు. సిఎం చంద్రబాబుకు పుష్పాలు అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి), దిల్మాంగే ని ముఖ్యమంత్రికీ పరిచయం చేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి, పటిష్టతకు మరింత బాధ్యత కలిగి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఘనంగా జరిగిన హనుమంత సువర్చలాదేవి కళ్యాణం



రాజంపేట,(ప్రజా సీమ) : పట్టణంలోని మెయిన్ రోడ్డు లోగల ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఉదయం హనుమంత సువర్చలాదేవిల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఉపాధ్యాయులు తుంటి పిచ్చయ్య, అరుణ దంపతులు స్వామివారి కల్యాణాన్ని జరిపించారు.దేవస్థానం చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో వేద పండితులు యతిరాజం హరినాథ శర్మ, రవికుమార్ శర్మలు ఈ కళ్యాణ క్రతువును నిర్వహించగా, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు పబ్లిశెట్టి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, భగవద్గీత సేవా సత్సంగం అధ్యక్షులు నాగా వేణుగోపాల్ రెడ్డి, చినేపల్లి చంగయ్య, బొమ్మ రామ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో సంబరాలు**

**- పెద్దఎత్తున హాజరైన తెలుగు తమ్ముళ్లు**





మదనపల్లె : ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతికి నేడు చారిత్రాత్మక విజయం లభించిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.మదనపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి 14 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో మార్చి 28న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో తీర్మానం చేసి పంపిన బిల్లును నేడు పార్లమెంట్,రాజ్యసభ ఉభయ సభలలో ఆమోదం పొందిన నేపథ్యంలో భారతదేశ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు సంబరాలు చేసుకుంటున్నారని,దీనిపై నిన్న మాజీ సీఎం తప్పుగా మాట్లాడటం బాధాకరమని విమర్శించారు.ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసిన బుద్ధిరాని జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పట్ల వ్యంగాస్త్రాలు సంధించడం సిగ్గుచేటు అని విమర.34 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుంటే రాజధాని అభివృద్ధి గిట్టని జగన్మోహన్ రెడ్డి వైసీపీ నేతలు అసత్యాలు మాట్లాడడం తగదని విమర్శించారు.ఎన్డీఏ రథసారధి ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో త్వరలో రాష్ట్రపతి ఆమోదం పొంది గెజిట్ రాబోతోందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం పట్టణ పురవీధుల్లో పార్టీ శ్రేణులతో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అరుణ్ తేజ్,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.జె.వెంకటేష్,నీలకంఠ,వోడెం సిద్ధప్ప,నవీన్ చౌదరి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,కెవి నాగరాజు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),రాగినేని రఘుపతి నాయుడు,మాజీ కౌన్సిలర్లు బాబు నాయుడు,రాధమ్మ,పులి మహాలక్ష్మి,నాగమణి,జాఫరున్నీ షా,విజయమ్మ,ఇక్బాల్,జెసిబి వేణు,డి.రవేష్ రెడ్డి,సహాదేవ నాయుడు,కరీముల్లా,ప్రభాకర్,కంచర్ల మల్లికార్జున నాయుడు,తమ్మిశెట్టి రామకృష్ణ,బోనాసి జాన్ బాబు,పూల మురళి,ఒంటికొండ వెంకటేష్,మాకినేని చంద్రశేఖర్,తాళ్ల గిరి,శ్రీవతి,రాటకొండ మధుబాబు,రెడ్డి శేఖర్ నాయుడు,గురుమూర్తి,డ్యాన్స్ రెడ్డి శేఖర్,రెడ్డి రాయల్,చల్లా చలపతి,రామిశెట్టి రెడ్డి కేశవ,విజయ్,మంజునాథ్,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసచివాలయాల సేవలు పారదర్శకంగా,వేగంగా అందాలి

**- ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశానిర్దేశం**





కురబలకోట (ప్రజాసీమ) : అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలం,నందిరెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,రికార్డుల నిర్వహణ,సిబ్బంది హాజరు విధానం,ప్రజల వినతులు ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసచివాలయ సిబ్బంది ప్రతిరోజు సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.హాజరు వ్యవస్థ కచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత,బాధ్యత పెరుగుతాయన్నారు.సచివాలయ సేవలు ప్రజలకు సులభంగా,పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.ప్రజల నుండి స్వీకరించిన వినతులు,ఫిర్యాదులను,అలాగే జిల్లా కేంద్రం నుండి పంపబడే వినతులు,వివిధ శాఖల సూచనలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా గ్రామస్తులు సమస్యలను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భూ రికార్డులు,ల్యాండ్ రిజిస్టర్లను కూడా పరిశీలించిన కలెక్టర్,అన్ని రికార్డులను సక్రమంగా నవీకరించి నిర్వహించాలని అధికారులకు సూచించారు.భూవివరాలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా భూ వివాదాలు తగ్గి ప్రజలకు సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు.సచివాలయంలో అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతోపాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు ధనుంజయులు,ఎంపీడీవో,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీ పై చర్యలు చేపట్టండి

**- భూ ఆక్రమణలు/ కళాశాల పన్ను బకాయిలపై ముఖ్యమంత్రికి టిఎన్ఎస్ఎఫ్ ఫిర్యాదు**

**- తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశం**

**- రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు**

**- టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్**



రాజంపేట,(ప్రజా సీమ) : గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును సైతం అక్రమ నిర్మాణాలు చేపట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు కి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్ పిర్యాదు చేశారు.గురువారం నాడు ఒంటిమిట్ట పర్యటన నిమిత్తం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అన్నమాచార్య యూనివర్సిటీ భూ ఆక్రమణలు , అదేవిధంగా దాదాపు 46, 81,177.00 రూపాయల పన్నుల ఎగవేత పై కూడా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత వ్యవహారంపై నీకు తెలిసి నివేదిక సమర్పించి చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా పోలి శివకుమార్ మాట్లాడుతూ అన్నమాచార్య యూనివర్సిటీ భూ భాగోతం బట్టబయలు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పంచాయతీ రాజ్ అలసత్వంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు.

# అమరావతి చట్టబద్ధతపై టిడిపి శ్రేణులు సంబరాలు

**- టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమం**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు పాపి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్,డక్కా రమేష్,మడక శ్రీనివాసులు,జబీబుల్లా,రెడ్డయ్య,ఫయాజ్,గండికోట శివ,అనిల్,మదార్ మరియు బాల ప్రతాప్ పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టమే నెగ్గింది

**- అమరావతి బిల్లు కు చట్టబద్ధత చమర్తి ఆధ్వర్యంలో సంబరాలు**









రాజంపేట,(ప్రజా సీమ) :ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ అమరావతిని రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటించిన సందర్భం ముఖ్యమంత్రి సారథ్యంలో ఓ చారిత్రాత్మక ఘట్టం అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు రాజంపేట పట్టణం నందు అమరావతి బిల్లు చట్టబద్ధతపై చమర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చట్టబద్ధత దిశగా కీలక తొలి ఘట్టం పూర్తయిందని,శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్న ప్రజల ఆకాంక్షను లోక్ సభ ఆమోదం తెలిపిందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అమరావతి విషయంలో మూడు ముక్కలాట ఆడిందని, ఇకమీదట రాజధాని ఎవరు మార్చే ఆలోచన లేకుండా అడుగు పడిందని,రాజధాని రైతుల త్యాగాలు, లక్షలాదిమంది ప్రజల ఆశలు ఫలించాయన్నారు. అంతకుముందు బిల్లు ఆమోదంపై నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి 101 టెంకాయ చమర్తి జగన్ మోహన్ రాజు కొట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి చట్టబద్ధతపై టిడిపి శ్రేణులు సంబరాలు

**-టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి**



సిద్ధవటం (ప్రజాసీమ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు జ్యోతి గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. గురువారం సాయంత్రం సిద్ధవటం మండలం టిడిపి మాజీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి నివాసం వద్ద గ్రామస్తులతో కలిసి దీపాలు వెలిగించి జై అమరావతి జై జై అమరావతి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి ఘనమైన వీడ్కోలు

## - వార్డు మెంబర్ల నుండి సన్మానం,అభినందనలు
## - హాజరైన విజయభారతి విద్యా సంస్థ అధినేత ఎన్.సేతు



మదనపల్లె (ప్రజాసీమ) : మదనపల్లి రూరల్ మండలం,కురవంక గ్రామపంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు.గురువారం గ్రామపంచాయతీ సచివాలయంలో ఈ పదవీ విరమణ కార్యక్రమాన్ని వార్డు మెంబర్లు,సచివాలయం ఉద్యోగులు,కార్మికులు,పంచాయతీ ప్రముఖుల సమక్షంలో ఎంతో వేడుకగా నిర్వహించారు.సర్పంచ్ పసుపులేటి చలపతిని వార్డు మెంబర్లు పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానించారు.ఆయన ఆధ్వర్యంలో వార్డు మెంబర్లను సన్మానించి,వారి సేవలను కొనియాడుతూ అభినందించారు.సర్పంచ్ సతీమణి,మాజీ సర్పంచ్ పసుపులేటి పార్వతమ్మ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వార్డు సభ్యులకు పూలమాలలు వేసి,శాలవులతో సన్మానించి వారికి తగిన గౌరవాన్ని ఇచ్చారు.తన ఐదేళ్ల పాలనలో తోడుగా ఉంటూ గ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సన్మానం అందుకున్న తర్వాత సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఐదేళ్ల తన పదవీకాలంలో కురవంక గ్రామపంచాయతీలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ముఖ్యంగా సరస్వతి నగర్ నందు తాగునీటి ట్యాంకు నిర్మాణం,రెడ్డీస్ కాలనీ నుండి కురవంకను కలుపుతూ నిర్మించిన బ్రిడ్జ్,మురికినీటి కాలువల నిర్మాణం,వీధిలైట్లు ఏర్పాటు,పారిశుధ్యం,తాగునీటి సరఫరా,ఇంకా అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు అందించడం జరిగిందని పేర్కొన్నారు.సుమారు రూ.10 కోట్ల నిధులతో అభివృద్ధి చేసినట్లు తెలియజేశారు.తనకు గత వైసిపి ప్రభుత్వంలో గాని,ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గానీ సహకారం అందించలేకపోయిన పంచాయతీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలియజేశారు.కేవలం గ్రామ పంచాయతీకి ఆదాయం రూపంలో వచ్చిన హౌస్ టాక్స్,అప్రూవల్,కన్వర్షన్,నీటి పన్ను,14,15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీని అభివృద్ధి చేసినట్లు సర్పంచ్ తెలియజేశారు.పంచాయతీలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం చేసి,గ్రామస్తులకు అవసరమైన సేవలను అందించినట్లు చెప్పారు.తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,కార్మికుల నుండి సర్పంచ్ దంపతులు ఘన సన్మానం అందుకున్నారు.వార్డు మెంబర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఐదేళ్ల పరిపాలనలో ఎక్కడ గాని ఏ సమస్య రాకుండా పరిష్కారం చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని చెప్పారు.ప్రభుత్వాల నుండి సహకారం లేకున్నా పంచాయతీని అభివృద్ధి చేస్తూ సమస్యలను పరిష్కరించిన సర్పంచ్ పసుపులేటి చలపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థ అధినేత ఎన్.సేతు,ఎన్ఆర్ఐ కువైట్ మాధవరెడ్డి, ప్రముఖ బిల్డర్ బోయపాటి మురళి,బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్,టిడిపి నాయకులు బంకు నారాయణ,పంచాయతీ సెక్రెటరీ మణికుమార్,కురవంక పంచాయతీ ప్రముఖులు విజయమ్మ,శ్రీనివాసులు,వార్డు మెంబర్లు గొంగడి కృష్ణమూర్తి,ఎస్.షాజహాన్ బాషా,చంద్రకళ,చందన, బీబీజాన్,డి.నాగరాజ,ఏ.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం



పుల్లంపేట, (ప్రజా సీమ)పుల్లంపేట మండలం,దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నేడు అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ..పుస్తకాలు చదవడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను చక్కగా వివరించారు. పుస్తకం లేని గది ఆత్మ లేని శరీరం వంటిదని తెలిపారు. పుస్తకాలు విజ్ఞాన భాండగారాలు అని,మన జ్ఞానాన్నీ పెంపొందించి ,మనలో సృజనాత్మకతను రూపొందించి, మిగిలిన తరాలకు విజ్ఞాన వారధులుగా పుస్తకాలు ఉంటాయని తెలిపారు. పుస్తక ప్రదర్శనలో పెద్ద బాలశిక్ష, బొమ్మలు,కథల పుస్తకాలు మిక్కిలి ఆకర్షణగా నిలిచాయి.

# ఇకనుంచి అమరావతి శాశ్వత రాజధాని

## - అమరావతి చట్టబద్ధతపై మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ

గాలివీడు,(ప్రజా సీమ) : ఇకనుంచి అమరావతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు పురం హెమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి పార్లమెంటులో చట్టబద్ధంగా ఆమోదం పొందినా సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం టిడిపి నాయకులు గేటు దగ్గర కూడలి లో కొవ్వొత్తుల వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని శాశ్వత రాజధానిగా ఏర్పాటు కావడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



భాస్కర్ నాయుడు,మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన రాజధాని -- మన అమరావతి" నినాదాలతో పుల్లంపేటలో సంబరాలు



ప్రజా సీమా న్యూస్: "మన రాజధాని మన అమరావతి" కార్యక్రమం భాగంగా పుల్లంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని అమరావతికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకత్వం మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అమరావతికి పట్టిన గ్రహణం వీడిన సందర్భంగా బాణాసంచా పేల్చి, కొవ్వొత్తులు వెలిగిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు "జై నరేంద్ర మోడీ", "జై చంద్రబాబు నాయుడు", "జై పవన్ కళ్యాణ్", "జై లోకేష్ బాబు" అంటూ నినాదాలు చేశారు. అమరావతి రాజధానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కేశినేని నారాయణ నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ మరోతు మల్లికార్జున, నాగేశ్వర్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుబ్బయ్య, బీజేపీ నాయకుడు మీనాక్షి సుబ్బరాయుడు, నూకల శరణం, దిగదారి శంకర, బలరాం నాయుడు, తెలుగు మహిళ నాయకులు రామలక్ష్మమ్మ, సౌభాగ్యవతి తదితరులు, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ సేవలు పారదర్శకంగా, వేగంగా అందాలి

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





మదనపల్లి,(ప్రజా సీమ) :అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం నందిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విధానం, ప్రజల వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. హాజరు వ్యవస్థ కచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయన్నారు. సచివాలయ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులను, అలాగే జిల్లా కేంద్రం నుండి పంపబడే వినతులు, వివిధ శాఖల సూచనలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామస్థుల సమస్యలను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను కూడా పరిశీలించిన కలెక్టర్, అన్ని రికార్డులను సక్రమంగా నవీకరించి నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా భూ వివాదాలు తగ్గి ప్రజలకు సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు. సచివాలయంలో అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ధనుంజయులు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన రాజధాని అమరావతి కి చట్ట బద్ధత





పుల్లంపేట,(ప్రజా సీమ) :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆదేశాలు మేరకు, పుల్లంపేట మండల హెడ్ క్వార్టర్ లో మన రాజధానికి పట్టిన గ్రహణం వీడిన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అమరావతికి మద్దతుగా జై నరేంద్ర మోడీ, జై చంద్రబాబు నాయుడు, జై పవన్ కళ్యాణ్, జై లోకేష్ బాబు అనే నినాదాలతో బాణాసంచి పేల్చి కొవ్వొత్తులు వెలిగించి అమరావతి రాజధానికి కి మద్దతును తెలియజేశారు. కేశినేని నారాయణ నాయుడు, పి.ఎ.సి ఎస్ చైర్మన్ మరోతు మల్లికార్జున, కావుటూరి నాగేశ్వర్ నాయుడు, కావుటూరిశ్రీనివాసులు నాయుడు, పసుపులేటి సుబ్బయ్య, బిజెపి మీనాక్షిసుబ్బరాయుడు, నూకల శరణం,దిగదారిశంకర, మాదినేని బలరాం నాయుడు, తెలుగు మహిళలో కేశినేని రామలక్ష్మమ్మ, సౌభాగ్యవతి,మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి విజయంలో బూత్ ఇంఛార్జిల పాత్ర క్రియాశీలకం

## - రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం వెల్లడి
## - ఐదు వార్డుల బూత్ ఇంచార్జిలకు ఘనసన్మానం



మదనపల్లె (ప్రజాసీమ) : మదనపల్లి నియోజక వర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా గెలుపుకు నిస్వార్థంగా సేవలందించి,పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి మదనపల్లె మున్సిపాలిటీలో 32,33,34,35,3 వార్డులలో అత్యధిక మెజారిటీ అందించ డంలో క్రియాశీలక పాత్ర పోషించిన బూత్ ఇంచార్జిలు,టిడిపి సైనికులను రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.2019 – 2024 మధ్య కాలంలోకూడా వైసిపి ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కష్టపడ్డ కార్యకర్తల కృషిని గుర్తించి వారిని సత్కరించి అభినందించడం జరిగిందని బొమ్మిశెట్టి పురుషోత్తం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 2019 ఎన్నికల ముందు వరకు ఉన్న,సీనియర్ నాయకులు కార్యకర్తలు ఒక ఎత్తయితే,2019 – 2024 మధ్య వైసిపి ప్రభుత్వ అరాచక పాలనలో తెలుగుదేశం పార్టీ వైపు నిలబడ్డ నాయకులు కార్యకర్తలు ఒక ఎత్తు అని కితాబునిచ్చారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించడం,అదే మాట మీద తాము కూడా నడవడం మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా షాజహాన్ బాషాని గెలిపించు కోవడం జరిగిందని గుర్తుచేశారు.పార్టీకి సేవలు అందించిన వారికి ఎటువంటి నామినేటెడ్ పదవులు రాకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం,కష్టపడిన పార్టీ శ్రేణులకు గుర్తింపునివ్వాలని,వార్డులలో ప్రోగ్రామ్స్ జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటిస్తు గౌరవించాలని కోరారు.ప్రస్తుతం పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికలలో పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు.గత ఐదేళ్ళు పార్టీ పిలుపు నిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి,ఇంటింటికి తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు,బూత్ ఇన్చార్జులు,కార్యకర్తలు ఎన్నో అవమానాలు బాధలు కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రోగ్రాంకు వెళ్ళినప్పుడు అప్పటి అధికార పార్టీ వాళ్ళ మీ భవిష్యత్తుకే మీకే గ్యారెంటీ లేదు – మీరు మాకేం గ్యారెంటీ ఇస్తారన్న మాటలు ఇప్పటికి చెవుల్లో మారుమోగుతూనే ఉన్నాయన్నారు.నేడు దాన్ని నిజం చేస్తూ,పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను,బూత్ ఇన్చార్జిలను విస్మరించి,ఇటీవల వచ్చిన వారికే అధిక ప్రాధాన్యతనిస్తూ వారిని అందలం ఎక్కించి సత్కరిస్తూ సన్మానాలు చేస్తూ కష్టకాలంలో కష్టపడిన నిజమైన కార్యకర్తలని పక్కన పెట్టడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# అమరావతినే ఏకైక రాజధాని కావడంపై హర్షం

**- అమరావతికి మోసం చేసిన వైకాపా - స్టేట్ డైరెక్టర్, డాక్టర్ వీరభద్రుడు**





సిద్ధవటం ప్రజా సీమ :వైకాపా, రాష్ట్రాన్ని మూడు ముక్కలాట చేసి అమరావతి రైతులను దగా చేశారని ఏపీ రాజధాని అమరావతిని చట్టసభల్లో చట్ట భద్రత చేయడంపై దీపాలు వెలిగించి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా గురువారం రాత్రి మండలంలోని మాధవరం గ్రామంలో ఏపీ స్టేట్ నూర్ భాషా/ దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ అమరావతి రాజధానిపై చట్టసభల్లో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆదేశాలతో ఇంటి గుమ్మం బయట దీపాలు వెలిగించి అమరావతి రాజధానిపై స్వాగతం పలికామని గత వైసిపి ప్రభుత్వం లో ఏపీ రాష్ట్రాన్ని మూడు రాజధానులు అంటూ వైకాపా మోసం చేసి ఏపీ రాష్ట్ర ప్రజలకు మోసం చేశారని అమరావతి రైతుల పైన తప్పుడు కేసులు పెట్టి వారి కుటుంబాలను సర్వనాశనం చేశారని ఆయన అన్నారు. పార్లమెంటులో చట్టబద్రత కల్పించి రాజధాని రైతులకు అమరావతి చుట్టుపక్కల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి బిల్లును ఆమోదించిన కేంద్ర మంత్రులకు పార్లమెంట్ మెంబర్లకు శతకోటి వందనాలు తెలియజేస్తూ అమరావతి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలందరూ ఎప్పుడు ఓట్లు వచ్చినా ఎలక్షన్ లో వచ్చిన కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీ అందివ్వాలని అన్నారు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్లో కూటమి విజయభేరి తధ్యమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య, ఐటిడిపి మండల అధ్యక్షులు హరి ప్రసాద్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు షేక్ కమాల్ బీ,మాధవరం1గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ మురళి, బూత్ ఇన్చార్జులు రామకృష్ణ, ఖాదర్ బాషా, పంచాయతీ వార్డు మెంబర్ మహబూబ్ బాషా, ఐటిడిపి మాధవరం1 ప్రధాన కార్యదర్శి సుబ్బరామయ్య, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి దృష్టికి మాధవరం త్రాగునీటి సమస్య

**- రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు**



సిద్ధవటం (ప్రజా సీమ) : త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఏపీ స్టేట్ నూర్ భాషా దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని మాధవరం గ్రామం లోని తన నివాసంలో గురువారం సాయంత్రం మాట్లాడుతూ ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మాధవరం గ్రామంలోని త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు త్రాగునీటి సమస్య పరిష్కారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు ఆదేశించారని ఆయన అన్నారు

# అన్నమాచార్య యూనివర్సిటీ భూ ఆక్రమణలు పై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

**-తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశం**

**-టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్**



రాజంపేట.ఏప్రిల్. 2 : గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికార దుర్వినియోగానికి పాల్ప డుతూ అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును సైతం అక్రమ నిర్మాణాలు చేపట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు కి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తో కలిసి ఫిర్యాదు చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఒంటిమిట్ట పర్యటన నిమిత్తం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అన్నమాచార్య యూనివర్సిటీ భూ ఆక్రమణలు, అదేవిధంగా దాదాపు రూ.46, 81,177.00 పన్నుల ఎగవేత పై కూడా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత వ్యవహారంపై నీకు తెలిసి నివేదిక సమర్పించి చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసినట్లు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా పోలి శివకుమార్ మాట్లాడుతూ అన్నమాచార్య యూనివర్సిటీ భూ భాగోతం బట్టబయలు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పంచాయతీ రాజ్ అలసత్వంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు.

# భక్తిరసంతో అలరించిన శ్రీ కోదండరాముని రథోత్సవం





ఒంటిమిట్ట(ప్రజా సీమ) :ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన ఈ రథోత్సవంలో శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిరసమయం చేశాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగుతూ అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. రథోత్సవానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యం విశేషం. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులని భావించి, ఆత్మ--అనాత్మ వివేకాన్ని గ్రహించేందుకు ఈ ఉత్సవం మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, డెప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మీయ సదస్సును జయ ప్రదం చేయండి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షణ్ముగం పిలుపు**

**- సదస్సుకు రానున్న రాష్ట్ర మంత్రులు**





మదనపల్లె ఏప్రిల్ 2, :ఈనెల19న తిరుపతి లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే బీసీల ఆత్మీయ సదస్సును జయ ప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగం పిలుపు నిచ్చారు. మదనపల్లె నందు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షులు, రజక సంఘాల సమైఖ్యా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లా డుతూ బీసీల హక్కుల సాధన కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి వాటిని సాధించుకునే దిశగా చేసే ప్రయత్నంలో భాగమే బీసీల ఆత్మీయ సదస్సు ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. తిరుపతి రామ తులసి కళ్యాణ మండపం నందు ఈనెల 19న జరుగు తుందని, ఈ సమా వేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తో పాటు ఆంధ్ర, తెలంగాణ, తమిళ నాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి ల నుండి రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతి నిధులు హాజరు కానున్నారని తెలిపారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు, బీసీ ఉ ద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు, బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్, కేంద్రం లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ మహిళలకు సబ్ కోట, జనాభా లెక్కల్లో బీసీలను కులాల వారీగా లెక్కించడం వంటి వాటిపై సదస్సు లో చర్చించడం జరుగుతుందని ప్రకటించారు. అనంతరం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా ముది మడుగు రామ్మూర్తి, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా లీలావతి లను నియమిస్తూ నియా మక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికా, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసల కుంట నాగయ్య, మాజీ కౌన్సిలర్ నీలకంఠ, జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయుడు, హోటల్ శంకర, ప్రభాకర్, శివ కుమార్, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, మదనపల్లి నియోజక వర్గ కార్యదర్శి జయ ప్రకాష్,పీలేరు నియోజక వర్గ కార్యదర్శి సాంబశివ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి

**సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు**



సిద్ధవటం (ప్రజా సీమ) :తెలుగు ప్రజల ఆత్మగౌరవం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి పార్లమెంట్ లో చట్టబద్ధతఅమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంటులో పూర్తి మెజారిటీతో ఆమోదం పొందిందని టీడీపీ సిద్దవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సాధారణ ప్రజలతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టపాసులు పేలుస్తూ, దీపాలు వెలిగించి, మిఠాయిలు పంచి పండుగ వాతావరణంలో ప్రజలతో కలిసి ఆనందం పంచుకున్నారు. అమరావతి కోసం నిరంతరం పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు , ప్రజల గొంతుగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు యువత ఆశయాలకు ప్రతీకగా నిలిచిన మంత్రి నారా లోకేష్ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతుందని, పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతాయని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతి చట్టబద్ధతకు హర్షం వ్యక్తం చేశారు.

# నవధాన్యాలతోనే భూసారం పెరుగుతుంది

లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 02 : మండలంలోని బండపల్లి గ్రామం నందు బి ఆర్ సి సెంటర్ ద్వారా నవధాన్యాల కిట్లను ప్రకృతి వ్యవసాయ జిల్లా డిపిఎం వెంకట మోహన్ ఆధ్వర్యంలో మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ నవధాన్య కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ నవధాన్యాల వల్ల భూసారం పెరిగి ప్రధాన పంటకు అవసరమయ్యే సూక్ష్మ మరియు స్థూల పోషకాలను అందిస్తుంది. భూమిలోని తేమశాతాన్ని పట్టి ఉంచుతుంది ఈ నవధాన్యాలు వేయడం వల్ల భూమి స్పాంజులాగా తయారవుతుంది. వానపాములు అభివృద్ధి చెందుతాయి . పర్యావరణాన్ని కాపాడుతుంది. వేడి నుంచి భూమిని సంరక్షిస్తుంది. ఈ నవధాన్యాలు వేయడం వల్ల పశువులకు ఎండాకాలంలో మేతగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్



మేకర్ సదాశివరెడ్డి మోడల్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఐసిఆర్పి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# కడప కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయావకాశాలు

**కఠినంగా పనిచేస్తే గెలుపు ఖాయం: ఎన్.డి. విజయ జ్యోతి**

కడప, ఏప్రిల్ 2 :కడప నగరంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డివిజన్ ఇన్చార్జీలతో మాట్లాడిన డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి , రాబోయే కడప కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి విజయావకాశాలు ఉన్నాయని తెలిపారు. పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేస్తే గెలుపు సాధ్యమని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలు పరిశీలిస్తూ, లోపాలను గుర్తించి సరిదిద్దాలని ఆమె సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.

# ఆరోగ్యం

## ఇలాంటి కొబ్బరి నీళ్లు తాగి చనిపోయిన వృద్ధుడు.. మీరు కూడా ఇలా తాగితే ప్రమాదంలో పడినట్లే



వేసవి కాలంలో డీహైడ్రేషన్ సమస్యలు ఎక్కువగా ఎదురవుతుంటాయి. ఒత్తిడి, వేడి, చెమటలతో శరీరంలోని నీరు, ఎలక్ట్రోలైట్లు తగ్గిపోతాయి. అలాంటి టైమ్‌లో సహజంగా శరీరానికి తక్షణ హైడ్రేషన్ అందించగలదీ ఒకే ఒక అద్భుత పానీయం అదే కొబ్బరి నీరు. ఇది సులభంగా దొరికే, తక్కువ ధరలో లభించే, ఆరోగ్య ప్రయోజనాల పుష్కలంగా కలిగిన అద్భుతమైన ఔషధం. అయితే ఈ కొబ్బరి నీళ్లతో ఎంత మొత్తంలో ఉపయోగాలు ఉన్నాయో కొన్ని దుష్ప్రయోజనాలు కూడా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీటిని సరైన రీతిలో తీసుకోకుండా, తప్పుగా తీసుకుంటే మనకు చాలా హాని కలిగే అవకాశం ఉంటుంది. అయితే ఈ స్టోరీలో కొబ్బరి నీళ్లు తాగేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తప్పుగా తీసుకుంటే ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది తెలుసుకుందాం.

కొబ్బరి నీళ్లు తాగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తప్పుగా నిల్వ చేస్తే ప్రమాదమే! కొబ్బరికాయను కోసిన వెంటనే నీటిని తాగడం ఉత్తమం. బయట ఉంచడం, ఎక్కువ సేపు నిల్వ చేయడం వల్ల ఆ నీటిలో బాక్టీరియా లేదా ఫంగస్ పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వేసవిలో అధిక ఉష్ణోగ్రత, తేమ కారణంగా మైక్రోఆర్గానిజమ్స్ వేగంగా పెరుగుతాయి. ఈ ఫంగల్ లేదా బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వాంతులు, వికారం, కడుపునొప్పి, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు ఎదురయ్యే సూచనలు ఉన్నాయి. ఒక రిపోర్ట్ ప్రకారం, 69 ఏళ్ల వృద్ధుడు నిల్వ చేసి ఉంచిన కొబ్బరి నీటిని తాగి తీవ్ర ఇన్ఫెక్షన్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన కేసు వెలుగులోకి వచ్చింది.

కొబ్బరి నీటిని ఎలా నిల్వ చేయాలి?

కోసిన వెంటనే తాగడమే ఉత్తమం. అవసరమైతే, గాలి చొరబడని బాటిల్ లేదా జిప్‌లాక్ కంటైనర్‌లో పెట్టి ఫ్రిడ్జ్‌లో 2 రోజులకు మించకుండా ఉంచండి. బహిరంగ ప్రదేశాల్లో ఉంచడం వల్ల అది చెడిపోతుంది. కలపలు, పిండితో కలిపిన కొబ్బరి నీరు తాగకండి. అది అస్వచ్ఛతకు దారితీస్తుంది.

వేసవిలో ఎప్పుడు తాగాలి? ఉదయాన్నే ఖాళీ కడుపుతో: జీర్ణక్రియను మెరుగుపరచడానికి, శరీరానికి నెమ్మదిగా తేమ అందించడానికి బెస్ట్ టైమ్. బయట నుంచి వచ్చిన వెంటనే: చెమట వల్ల పోయిన ఎలక్ట్రోలైట్లను తిరిగి సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. జిమ్ తర్వాత: వ్యాయామం తరువాత ఈ కొబ్బరి నీళ్లను తీసుకుంటే ఎలక్ట్రోలైట్ రీప్లేస్మెంట్‌కు సహజమైన ప్రత్యామ్నాయంగా ఇవి ఉపయోగపడతాయి. కొబ్బరి నీటి ఆరోగ్య ప్రయోజనాలు హైడ్రేషన్ %ఽ% ఎలక్ట్రోలైట్ల సమతుల్యత ఇందులో పటాషియం, సోడియం, మ్యాగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించగలవు. తక్కువ కేలరీలతో ఎక్కువ మేలు 100 మిల్లీ లీటర్ల కొబ్బరి నీటిలో 19–25 కేలరీలు మాత్రమే ఉంటాయి. బరువు తగ్గించుకునే వారికి ఇది మంచి ఎంపిక. ప్రకృతి సిద్ధమైన డిటాక్స్ డ్రింక్ లివర్, కిడ్నీల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు విషతత్వాన్ని దూరం చేస్తాయి.చర్మం మరియు జుట్టుకు మంచిది నలిపిన కొబ్బరి నీరు ముఖానికి రాసినా, తాగినా చర్మానికి చల్లదనాన్ని కలిగిస్తుంది. ఇది సహజసిద్ధమైన స్కిన్ హైడ్రేటర్.

## చికెన్, మటన్ లేకుండా ఎంప్టీ బిర్యానీ..



ఇప్పుడున్న కాలంలో చాలా మందికి వంటలు ఎలా చేసుకోవాలో తెలియడం లేదు. అందుకే అందరూ బయటి నుంచి ఆహారాన్ని తీసుకొచ్చి తింటున్నారు. అలాగే ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. మరీ ముఖ్యంగా బ్యాచిలర్స్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. అయితే బ్యాచిలర్స్ సులభంగా తమ ఇంట్లోనే బిర్యాని చేసుకోవచ్చు. అది చికెన్, మటన్ బిర్యానీని మించి ఉంటుంది. అదే ఎంప్టీ బిర్యాని. ఇది చాలా సింపుల్ రెసిపీ.. వంట ఏంటో తెలియని వ్యక్తులు కూడా దీనిని చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి రెసిపీ, ఈ ఎంప్టీ బిర్యానీని చేసుకునే విధానం, కావాల్సిన పదార్థాలు అన్నీ ఈ స్టోరీలో వివరించాము. మీరూ ఓసారి ట్రై చేయండి. ఎంప్టీ బిర్యాని తయారీకి కావాల్సిన పదార్థాలు ఒక కేజీ బియ్యం 12 ఇలాచీ రెండు ఇంచుల దాల్చిన చెక్క 20 లవంగాలు 100 గ్రాముల పెరుగు ఒక చెంచా ధనియాల పొడి నాలుగు చెంచాల అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక గుప్పెడు జీడిపప్పు మూడు ఉల్లిపాయలు నాలుగు టమోటాలు పిడికెడు కొత్తిమీర మూడు పచ్చి మిర్చి పిడికెడు పుదీనా నాలుగు చెంచాల నూనె ఒక చెంచా కారం రుచికి సరిపడా ఉప్పు.

ఎంప్టీ బిర్యాని తయారీ విధానం ఈ ఎంప్టీ బిర్యానీ చేసుకోవడానికి ముందుగా.. మీకు కావాల్సినంత బియ్యం తీసుకోవాలి. ఆ బియ్యాన్ని మూడు సార్లు బాగా కడిగి.. అందులో నీళ్లు పోసి పక్కన పెట్టుకోవాలి. ఒక అరగంట పాటు అలా పక్కన పెట్టేస్తే ఆ బియ్యం సరిగ్గా నానుతుంది. ఇప్పుడు 12 ఇలాచీ, రెండు ఇంచుల దాల్చిన చెక్క 20 లవంగాలు తీసుకోవాలి. వాటిని దోరగా వేయించుకొని, చక్కగా పొడి చేసుకొని పక్కన పెట్టుకోవాలి. అలాగే టమాటోలు, ఉల్లిపాయలను సన్నగా తురుముకోవాలి.

ఇప్పుడు బిర్యాని హండి తీసుకొని పొయ్యి మీద పెట్టుకోవాలి. ఇప్పుడు అందులో నాలుగు చెంచాల నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తరువాత అందులో ఉల్లిపాయలను వేసుకోవాలి. ఆ తరువాత మూడు పచ్చి మిర్చి వేసుకొని.. ఉల్లిపాయలు బాగా బ్రౌన్ అయ్యేంత వరకు వేయించుకోవాలి. ఉల్లిపాయలు బాగా బ్రౌన్ అయ్యాక.. అందులో గుప్పెడు పుదీనా, గుప్పెడు కొత్తిమీర కూడా వేసుకోవాలి. ఒక్కసారి అలా కలుపుకున్న తరువాత.. అందులో నాలుగు చెంచాల అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని.. పచ్చి వాసన పోయేంత వరకు వేయించుకోవాలి.

## మామిడి పండ్లతో అదిరిపోయే స్మూతీ బ్రేక్‌ఫాస్ట్.. చుక్క చుక్కలో తాజాదనం, ఎలా చేసుకోవాలో తెలుసా?



వేసవి వచ్చిందంటే ప్రతి ఒక్కరూ చల్ల చల్లని కూల్ డ్రింక్స్, కడుపులో చల్లదనాన్ని కోరుకుంటారు. చాలా చల్లని పదార్థాలను తీసుకోవాలని అనుకుంటూ ఉంటారు. అలాగే చాలా మందికి ఎండ కారణంగా సాధారణంగానే బ్రేక్‌ఫాస్ట్ తినాలని అనిపించదు. అలా అని బ్రేక్‌ఫాస్ట్ మానేయడం కూడా అస్సలు మంచిది కాదు. అందుకోసమే సమ్మర్ స్పెషల్, ఆరోగ్యానికి ఎంతో మంచిదైనా, చల్ల చల్లని స్మూతీలు ఎక్కువ మంది మొగ్గు చూపుతుంటారు. వాటిల్లోనూ మ్యాంగో స్మూతీని ఎక్కువ మంది ఇష్టపడుతుంటారు. ఎందుకంటే వేసవిలో ఈ పండు ఎక్కువగా దొరకడంతో పాటు.. ఇందులో ఉండే పోషకాలు మంచి శక్తిని అందిస్తాయి. అలాగే జీర్ణవ్యవస్థకు కూడా చాలా మంచిది. అయితే చాలా మందికి ఈ మ్యాంగో స్మూతీ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో మ్యాంగో స్మూతీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? చేసుకునే విధానం ఏమిటి అనేది తెలుసుకుందాం.

మ్యాంగో బెర్రీ స్మూతీ తయారీకి కావలసిన పదార్థాలు 1 కప్పు మామిడి ముక్కలు (పండినవి, తరిగి చల్లగా ఉంచినవి)

1/2 కప్పు మిక్స్ చేసిన బెర్రీలు (స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్బెర్రీ – ఎంచుకున్నవి) 1/2 కప్పు పెరుగు లేదా యోగర్ట్ (ప్రొబయోటిక్ కోసం) 1/4 కప్పు పాలు (బాదం లేదా సోయా పాలు వాడవచ్చు)

1 టీస్పూన్ తేనె లేదా మెపిల్ సిరప్ (తీపి కోసమైతే)

1 టేబుల్ స్పూన్ చియా గింజలు (ఐచ్ఛికం) ఐస్ క్యూబ్స్ – కొంత చల్లదనం కావాలనుకుంటే

తయారు చేసేవిధానం ఈ స్మూతీ తయారు చేసుకోవడానికి ముందుగా మంచి, తాజా మామిడి పండ్లను తీసుకోవాలి. వాటి తొక్క తీసి, కాండాలను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక బ్లెండర్ తీసుకోవాలి. ఆ బ్లెండర్‌లో ముందుగా మామిడి ముక్కలు, బెర్రీలు, పెరుగు వంటి వాటిని వేసుకోవాలి. అలాగే ఆ మిశ్రమంలో కొన్ని చియా గింజలను కూడా జత చేసుకోవాలి. ఇప్పుడు అందులో తేనె కూడా జత చేసుకోవాలి. స్మూతీ చల్ల చల్లగా కావాలనుకునే వ్యక్తులు ఆ స్మూతీలో కొన్ని ఐస్ ముక్కలను కూడా వేసుకోవాలి. కావాలనుకుంటే పై నుంచి కొద్దిగా పాలు కూడా వేసుకొని స్మూతిని మరింత రుచికరంగా మార్చుకోవచ్చు. ఇప్పుడు ఆ బ్లెండర్ జార్‌లో వేసుకున్న ముక్కలన్నిటినీ బాగా మెత్తబడి వరకు, మెత్తగా రుబ్బుకోవాలి. అందులో మనం వేసుకున్న ముక్కలన్నీ బాగా గ్రైండ్ అయ్యేంత వరకు గ్రైండ్ చేసుకోవాలి. ఆ తరువాత ఆ స్మూతిని ఒక గ్లాస్‌లో తీసుకొని దానిపై కొన్ని పుదీనా ఆకులను చల్లుకుంటే.. ఎంతో రుచికరమైన మ్యాంగో స్మూతీ బ్రేక్‌ఫాస్ట్ సిద్ధమైనట్లే.

ఈ స్మూతీ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఈ స్మూతీ ఎంత రుచికరంగా ఉంటుందో, ఆరోగ్యానికి కూడా అంతే మంచిది. ఈ స్మూతీలో ఉండే సహజసిద్ధమైన చక్కర శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే నీరసం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. దీంతో పాటు ఇందులోని ప్రొబయోటిక్స్, ఫైబర్ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. తద్వారా జీర్ణక్రియ సరిగ్గా జరగడంతో పాటు తిన్న ఆహారం జీర్ణమైపోతుంది. అలాగే ఈ స్మూతీలోని గుణాలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఇందులోని విటమిన్ ఏ, సీలు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చర్మ కాంతిని ఎన్‌హ్యాన్స్ చేస్తాయి. చర్మం మిలమిలా మెరిసిపోయేలా చేస్తుంది.

## నార్త్ ఇండియా స్పెషల్ 'మలై కోఫ్తా'..



తినడానికి కొత్తగా ఏదైనా ట్రై చేయాలనుకునేవారికి మలై కోఫ్తా ఓ సారి ట్రై చేసి చూడండి. మలై కోఫ్తా అనేది ఉత్తర భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందిన వంటకం. ఇది చాలా రుచికరమైనది, క్రీమీగా ఉంటుంది. ఇది ఎక్కువగా రెస్టారెంట్‌లో దొరుకుతుంది..అయితే దీన్ని మీరు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. మలై కోఫ్తా కర్రీ తయారీకి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

మలై కోఫ్తా కర్రీ తయారీకి కావలసిన పదార్థాలు పన్నీర్ – 200 గ్రాములు (తురిమినది) ఉడికించిన బంగాళాదుంపలు – 2 పసుపు – 1/2 టీ స్పూన్ కారం – 1 టీ స్పూన్ ధనియాల పొడి – 1 టీ స్పూన్ గరం మసాలా – 1/2 టీ స్పూన్ కసూరి మేథి – 1 టీ స్పూన్ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లు జీడిపప్పు – 10 కిస్మిస్ – 10 ఉప్పు – సరిపడా నూనె – సరిపడా ఉల్లిపాయలు – 2 (సన్నగా తరిగినవి) టమోటాలు – 3 (గుజ్జుగా చేసినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్ జీడిపప్పు పేస్ట్ – 2 టేబుల్ స్పూన్లు క్రీమ్ – 1/2 కప్పు ఉప్పు – రుచికి సరిపడా.

మలై కోఫ్తా కూర తయారీ విధానం –ముందుగా కోఫ్తా ఒక గిన్నెలో పన్నీర్ తరుము, ఉడికించి మాష్ చేసిన బంగాళాదుంపలు, మైదా పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి. –కొద్దిగా పిండి మిశ్రమాన్ని తీసుకుని చిన్న ఉండలుగా చేసుకుని మధ్యలో జీడిపప్పు, కిస్మిస్ ముక్కలు పెట్టి మూసివేయాలి. –తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేసి తయారుచేసుకున్న కోఫ్తాలను బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. –ఇప్పుడు స్టవ్ మీద మరో బాండీ పెట్టి నూనె వేడి చేసి ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. –తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం వేయించాక టమోటా గుజ్జు, పసుపు, కారం, ధనియాల పొడి వేసి నూనె పైకి తేలే వరకు వేయించాలి.

తర్వాత జీడిపప్పు పేస్ట్, క్రీమ్, గరం మసాలా, కసూరి మేథి, ఉప్పు వేసి బాగా కలపాలి. –కొద్దిగా నీరు పోసి గ్రేవీని మరిగించాలి. –వేయించిన కోఫ్తాలను గ్రేవీలో వేసి 5 నిమిషాలు ఉడికించాలి.అంతే మలై కోఫ్తా రెడీ. –వేడివేడిగా మలై కోఫ్తా కూరను చపాతీ, నాన్ లేదా అన్నంతో తింటే అదిరిపోతుందంతే.

దినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# సినిమా న్యూస్



## 'జన నాయగన్' రిలీజ్ వివాదం ఓ కుట్ర?



కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత దళపతి నటించిన చివరి సినిమా -జన నాయగన్-. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ చేసిన చివరి సినిమా ఇది. నటకు గడ్ బై చెబుతూ రాజకీయ అంశాల నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. జనవరి 9న పొంగల్ రేసులో భాగంగా రిలీజ్ చేయాలని మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. అంతే కాకుండా విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో భారీ స్థాయిలో ఆయనకు ఓ ఫేర్‌వెల్ మూవీలా ఉండాలని అన్ని జాగ్రత్తలు తీసుకుని పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అనూహ్యంగా సెన్సార్ వివాదం తలెత్తడంతో జనవరి 9న రిలీజ్ ఆగిపోయింది. అక్కడి నుంచి కథ అనేక మలుపులు తిరుగుతూ ఫైనల్‌గా తమిళనాడు ఎన్నికల కారణాల చేత ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. రిలీజ్ పేరెత్తితే ఎలక్షన్ కోడ్ అని కొందరు, రివైజింగ్ కమిటీ క్లియరెన్స్ ఇంకా రాలేదని మరి కొందరు, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తరువాత రిలీజ్ అవుతుందని మరి కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉంటే -జన నాయగన్- రిలీజ్ వివాదంపై హీరో విజయ్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ్ -జన నాయగన్- రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని నెలలుగా ఈ సినిమా రిలీజ్ విషయంలో సందిగ్ధత నెలకొన్ని విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ వివాదంపై కీలక ఆరోపణలు చేశారు. సినిమా విడుదల విషయంలో కుట్ర జరుగుతోందన్నారు. తనకు న్యాయం కావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. -కరూర్ ఘటన ఒక ఉమ్మడి కుట్ర అని చాలా మంది చెబుతున్నారు. మీకు న్యాయం జరగాలని నేను ఎలా అయితే కోరుతున్నానో నాకు అలాగే న్యాయం జరగాలని కోరుతున్నా అన్నారు. దీంతో విజయ్ -జన నాయగన్- రిలీజ్ వెనుక కుట్ర కోణం దాగి ఉందని, విజయ్‌ని రాజకీయంగా దెబ్బ కొట్టాలన్న ఆలోచనలో భాగంగానే సినిమాని విడుదల కానివ్వడం లేదనే చర్చ తమిళనాట మొదలైంది. గత కొన్ని నెలలుగా ఇదే అనుమానాన్ని విజయ్ అభిమానులు వ్యక్తం చేయడం, అదే విషయాన్ని తాజాగా ఎన్నికల ప్రచార సభలో విజయ్ స్పష్టం చేయడం తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.

## తెలుగు అబ్బాయిలపై డైరెక్టర్ మానస శర్మ ప్రశంసలు!



సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన 'రాకాస' సినిమా ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్స్‌లో దర్శకురాలు మానస శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. తెలుగు అబ్బాయిల గురించి ఆమె పాజిటివ్‌గా స్పందించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. అసలు ప్రమోషన్స్‌లో ఏం జరిగింది? ఈ సినిమా కథాకమామిషు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. రీసెంట్ ప్రమోషన్స్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు మానస శర్మ చాలా కూల్‌గా సమాధానమిచ్చారు. వెబ్ సిరీస్ ప్రపంచం నుండి వెండితెరకు దర్శకురాలిగా పరిచయం అవుతున్న ఆమెను అందరూ ప్రశంసిస్తుంటే ఎలా అనిపిస్తుందని అడగ్గా.. "తెలుగు అబ్బాయిలు చాలా మంచోళ్లు.. అమ్మాయిలు ఏం చేసినా బాగా ఎంకరేజ్ చేస్తున్నారు" అంటూ వారిపై ప్రశంసలు కురిపించారు. పక్కనే ఉన్న హీరో సంగీత్ శోభన్ కూడా జోక్యం చేసుకుని, "ఆమె శ్రీకాకుళం అమ్మాయి, గోల్డ్ మెడలిస్ట్.. ఆమె టాలెంట్‌ను గుర్తించి అందరూ పాజిటివ్‌గా సపోర్ట్ చేస్తుంటే సంతోషంగానే ఉంటుంది కదా" అని తెలుగు యూత్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఇక సినిమా విషయానికి వస్తే, 'రాకాస' కేవలం హారర్ సినిమా మాత్రమే కాదు. ఇందులో ఫాంటసీ మరియు కామెడీ అంశాలను కూడా దర్శకురాలు అద్భుతంగా మేళవించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఒక చిన్న ఊరిని పట్టి పీడిస్తున్న ఒక క్రూరమైన 'రాకాసి' చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అసలు ఆ రాక్షసుడు ఎక్కడి నుండి వచ్చాడు? ఊరి ప్రజలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు? అనే పాయింట్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. నిహారిక కొణిదెల నిర్మించిన ఈ చిత్రం టెక్నికల్‌గా కూడా చాలా రిచ్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో సంగీత్ శోభన్ తన ప్రేయసి కోసం ఆ ఊరికి వచ్చి, అనుకోకుండా ఆ రాక్షసుడి ఉచ్చులో చిక్కుకుంటాడు. స్వతహాగా పిరికివాడైన హీరో, ఆ భయంకరమైన రాక్షసుడిని ఎలా ఎదుర్కొన్నాడు అనేది చాలా ఫన్నీగా చూపించబోతున్నారు. ముఖ్యంగా సీనియర్ నటుడు బ్రహ్మాజీతో కలిసి సంగీత్ చేసే హంగామా సినిమాకు హైలైట్ అని తెలుస్తోంది. సంగీత్ శోభన్ మార్క్ కామెడీ టైమింగ్, బ్రహ్మాజీ హ్యూమర్ వెండితెరపై నవ్వులు పూయించడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. వేసవి కానుకగా ఏప్రిల్ 3వ తేదీన రేపు 'రాకాస' గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఒక మహిళా దర్శకురాలికి తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న మద్దతు చూస్తుంటే చాలా ముచ్చటగా ఉంది. టీజర్, ట్రైలర్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, థియేటర్లలో ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి. హారర్‌తో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీని కోరుకునే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. మన శ్రీకాకుళం అమ్మాయి మానస శర్మకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుందాం!

## అక్కడ టాప్‌లో ధురంధర్ డైరెక్టర్!



ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మూవీ -ధురంధర్ 2-. జియో పాలిటిక్స్ పరంగా సరికొత్త చర్చకు తెరలేపిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డుల్ని తిరగరాస్తూ వసూళ్ల భీభత్సాన్ని సృష్టిస్తోంది. ఫస్ట్ పార్ట్ కొన్ని దేశాల్లో బ్యాన్ కావడంతో -ధురంధర్ 2-ని కూడా బ్యాన్ చేస్తారనే అనుమానాలు తలెత్తాయి. కానీ ఎక్కడా బ్యాన్‌కు గురి కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా వసూళ్ల సునామీని సృష్టిస్తూ రికార్డుల్ని తిరగరాస్తోంది. ఇప్పటికే పలు రికార్డుల్ని తరిగరాసిన -ధురంధర్ 2- సరికొత్త రికార్డుల దిశగా వయనిస్తూ చర్చనీయాంశంగా మారింది. మార్చి 19న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ అయినా ఈ సినిమా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో వరల్డ్ వైడ్‌గా రూ.1457 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. కేవలం విడుదలైన పదిహేను రోజుల్లోనే దాదాపు రూ.1500 కోట్ల మార్కుని చేరుకోవడం ఓ రికార్డుగా ట్రేడ్ వర్గాలు, ట్రేడ్ ఎనలిస్ట్‌లు చెబుతున్నారు. ఈ సినిమాతో ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండియాగా మారిపోయాడు దర్శకుడు ఆదిత్యధర్. దర్శకుడిగా -ధురంధర్- రెండు భాగాలతో కలిపి చేసింది మూడు సినిమాలే అయినా ఒక్కసారిగా వార్తల్లో నిలిచి దేశ వ్యాప్తంగా హాట్ అయ్యాడు. దీంతో ఆదిత్యధర్ ఐఎండీబీ పాపులర్ ఇండియన్ లిస్ట్‌లో ఫస్ట్ ప్లేస్‌ని ఆక్రమించాడు. ప్రముఖ అంతర్జాతీయ సినీ డేటా బేస్ సంస్థ ఐఎండీబీ తాజాగా ఈ వారానికి -మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్- జాబితాను విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు 20 కోట్ల మందికి పైగా సందర్శించే నెటిజన్‌ల సెర్చ్, ట్రెండ్స్, పేజ్ వ్యూస్ ఆధారంగా ఈ ర్యాంకులను ప్రకటించింది. ఈ జాబితాలో ప్రధానంగా స్టార్ హీరో, హీరోయిన్‌లే అగ్రస్థానంలో నిలుస్తుంటారు. కానీ ఈ సారి సరికొత్త రికార్డును సృష్టిస్తూ దర్శకుడు ఆదిత్యధర్ నంబర్ 1 స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. దీనికి ప్రధాన కారణం ఆదిత్యధర్ తెరకెక్కించగా రీసెంట్‌గా విడుదలై సంచలనం సృష్టిస్తున్న -ధురంధర్ 2- మూవీ. రికార్డు స్థాయిలో రాకెట్ వేగంతో కలెక్షన్‌ల సునామీని సృష్టిస్తూ వరుస రికార్డుల్ని అధిమిస్తూ బాక్సాఫీస్ వద్ద -ధురంధర్ ది రివేంజ్- దూసుకుపోతోంది. ఈ మూవీతో దర్శకుడు ఆదిత్యధర్ పాపులర్ కాగా అతనితో పాటు ఈ మూవీలో నటించిన నటీనటులు కూడా ఐఎండీబీ సైట్‌లో అనూహ్య రీతిలో ఊహించని స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో దర్శకుడు ఆదిత్యధర్ మొదటి స్థానాన్ని సొంతం చేసుకోగా హీరోయిన్ సారా అర్జున్ సెకండ్ ప్లేస్‌ని దక్కించుకుంది. -ధురంధర్ 2-లో సారా అర్జున్ యలీనాగా ప్రేక్షకుల్ని ఫిదా చేయడం తెలిసిందే. అయితే హీరో రణ్‌వీర్ సింగ్ మాత్రం మూడవ స్థానాన్ని దక్కించుకోవడం గమనార్హం. జస్కీరత్ సింగ్ రంగీగా, హమ్జాగా తనదైన స్టైల్లో నటించి రణ్‌వీర్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుని అందరిని ఆశ్చర్యపరిచాడు. దీంతో అతన్ని మూడవ స్థానం వరించింది. ఇక ఈ మూవీలో నటించిన సువీందర్ విక్కీ 18వ స్థానాన్ని, డానిష్ పాందోర్ 25వ స్థానాన్ని, మాధవన్ సహాయకుడిగా నటించిన మానవ్ గోహిల్ 38వ ప్లేస్‌ని దక్కించుకోవడం గమనార్హం.

## ఆ నిర్మాత సలహా వల్లే నటిగా ఈ స్థాయిలో ఉన్నా



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న నటి దివ్యా దత్తా మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం ఆమె నటించిన చిరాయా వెబ్ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతూ మంచి స్పందన అందుకుంటోంది. ఈ సిరీస్‌తో ఆమె తన నటనా ప్రయాణాన్ని కొత్త కోణంలో మళ్లీ నిర్వచించుకుంటూ, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో కూడా తన ప్రత్యేకతను చాటుతున్నారు. దివ్యా దత్తా కెరీర్‌ను పరిశీలిస్తే, అది సాధారణ ప్రయాణం కాదు. కెరీర్ ప్రారంభంలో అవకాశాల కోసం ఎదురుచూసిన ఆమెకు నిజమైన టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది వీర్ జారా. ఈ సినిమా సక్సెస్ తర్వాత ఆమెకు ఇండస్ట్రీలో గుర్తింపు పెరిగింది. అయితే, అదే సమయంలో వచ్చిన వరుస అవకాశాలు ఆమెను ఒక కీలక నిర్ణయం తీసుకునే దశకు తీసుకెళ్లాయి. వీర్ జారా తర్వాత దివ్య దత్తాకు భారీ అవకాశాలు క్యూ కట్టగా వాటిలో ఏకంగా 20 సినిమాలకు సైన్ చేసిన దివ్యా, ఆ అవకాశాలను ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై సందిగ్ధంలో పడినట్టు తెలిపారు. అప్పుడు ప్రముఖ నిర్మాత ఆదిత్య చోప్రా ఇచ్చిన సలహా ఆమె జీవితాన్ని మలిచినట్టు దివ్య వెల్లడించారు. డబ్బు కోసమే సినిమాలు చేస్తావా? లేక మంచి నటిగా ఒక లెగసీని వదిలి వెళ్తావా? అని ఆదిత్య చోప్రా అడిగిన ప్రశ్న ఆమె ఆలోచనలను పూర్తిగా మార్చేసింది. ఆ ఒక్క మాట దివ్యా దత్తాను డేరింగ్ డెసిషన్ తీసుకునేలా చేసింది. దాంతోనే ఇంకా షూటింగ్ మొదలవని సినిమాల అడ్వాన్స్‌లను తిరిగి ఇవ్వడం ద్వారా ఆమె తన కెరీర్‌ను కొత్త దిశలో మలచుకున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma